టైమ్స్ ఆఫ్ వార్త
ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి
తెలుగు దినపత్రిక
తెలంగాణ ఆదివారం, 03 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 89 పేజీలు 08 వెల : 6/-

మోడీ, రేవంత్ ట్వీట్ ఫైట్

- మోదీజీ.. మీవన్నీ అపోహలు, అవాస్తవాలే
- ఎవరూ చేయనట్లు రైతుల్ని రుణ విముక్తుల్ని చేశాం
- రూ.10 లక్షల వైద్యం.. మహిళలకు ఉచిత బస్సు
- ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్లతో వారు హ్యాపీ
- మా హయాంలో ఇంచు చెరువు కూడా కబ్జా కాలే
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాకుండానే దేశంలో ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా రుణ మాఫీ ప్రక్రియను రాష్ట్ర స్థాయిలో అమలు చేశాం. రైతును రాజును చేశాం. రాష్ట్రంలో 22,22,365 మంది రైతులు ఇప్పుడు రుణ విముక్తులయ్యారు. రూ.2 లక్షల వరకూ వారి పేరిట ఉన్న అన్ని రుణాలనూ మాఫీ చేశాం. కేవలం 25 రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.18 వేల కోట్లకుపైగా జమ చేశాం" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ, తన సర్కారుకు సంబంధించి ఆయన అపోహలు, అవాస్తవాలతో ప్రకటన చేశారని తప్పుబట్టారు. గత డిసెంబరు 7న కాంగ్రెస్ అధికారం చేపట్టగానే, పదేళ్ల బీఆర్ఎస్ చీకటి పాలన నుంచి విముక్తి కలిగిందని రాష్ట్ర ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నెలకొన్న నిరాశా నిస్పృహలు, చీకటిని తమ 11 నెలల పాలనలో పారదోలామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయించే సూర్యుడిలా తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తోందని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రధానికి రేవంత్ ట్వీట్ చేశారు. ఆ వివరాలు.. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కేవలం రెండు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్యం అనే రెండు హామీలను అమలు చేశాం. గత 11 నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మహిళలు బస్సుల్లో ప్రయాణించారు. ఫలితంగా, వారికి రూ.3,433.36 కోట్లు ఆదా అయ్యాయి. మహిళలకు ఉచిత విద్యుత్తు అందుతోంది. 200 యూనిట్ల వరకూ ఇళ్లకు ఎటువంటి చార్జీలు వసూలు చేయడం లేదు. అంతేనా.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ల ధరాభారంతో మహిళలు సతమతమవుతుంటే.. కాంగ్రెస్ పాలిత తెలంగాణలో కేవలం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇంటికి వస్తోంది. ఇప్పటి వర కూ 1.31 కోట్లకుపైగా సిలిం డర్లను వారికి అందించాం. 42,90,246 మంది లబ్ధిదారులు నవ్వుతూ కిచెన్‌లోకి వెళ్లారు. అందుకే, వారంతా మా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారు. పరీక్షల నిర్వహణ, యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడంలో పదేళ్ల వైఫల్యం తర్వాత.. అతి పెద్ద రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రభుత్వం చేపట్టింది. గడిచిన 11 నెలల్లో మా ప్రభుత్వం 50 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసింది. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తోంది. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో నియామకాలు చేపట్టలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యార్థులను తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. అందుకే, పదేళ్ల తర్వాత ఇప్పుడు వారిలో ఆనందం వెల్లివిరుస్తోంది. గతంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని మేం ప్రక్షాళన చేసి.. పునరుజ్జీవింపజేస్తున్నాం. నాలాలు, చెరువులను పరిరక్షిస్తున్నాం. గత పదేళ్లుగా ఆక్రమించిన, ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన జల వనరులను మేం పరిరక్షిస్తున్నాం.



మిగతా 7లో..

సంక్రాంతిలోపు స్థానిక ఎన్నికలు



- నాలుగేండ్లూ రేవంతే సీఎం
- రాష్ట్రంలో 20 లక్షల ఇండ్ల నిర్మాణమే లక్ష్యం
- లబ్ధిదారుల ఎంపిక బాధ్యత గ్రామసభలదే
- ప్రత్యేక యాప్‌లో ఇండ్ల వివరాలు అప్‌లోడ్
- నాలుగు దశల్లో నిధులు విడుదల
- కేంద్రం ఎంత ఇచ్చినా తీసుకుంటాం
- మిగతాది సర్కారే భరిస్తుంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమ ప్రభుత్వానికి ఒక నెల నాలుగేండ్ల సమయం ఉందనీ, అప్పటివరకు రేవంతే ముఖ్యమంత్రి గా కొనసాగుతారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరిగి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనీ, అప్పుడు సీఎం ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పారు. ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి ప్రతిపక్షాల నేతలు అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయనీ, వచ్చే సంక్రాంతి నాటికి కొత్త పాలక వర్గాలు కొలువుదీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఇష్టాగోష్టిగా విలేకర్లతో మాట్లాడారు. రానున్న 15 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా సిద్ధమవుతుందని తెలిపారు. మొదటి దశలో స్థలాలు ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక యాప్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆధార్‌తో సహా అన్ని వివరాలు యాప్‌లో పొందుపరుస్తామని తెలిపారు. ఈనెల 5, 6 తేదీల నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టనున్నట్టు చెప్పారు. గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే లబ్దిదారుల జాబితాలను ఖరారు చేస్తామన్నారు. వారికి కచ్చితంగా 400 చదరపు అడుగుల జాగా ఉంటే సరిపోతుందనీ, అయితే ఇంటి డిజైన్ లబ్దిదారుల ఇష్టమేనన్నారు. లబ్దిదారులను ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని చెప్పారు. స్మార్ట్ కార్డుల ఆధారంగా ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల పేరిట ఇల్లు కేటాయిస్తామనీ, వారు లేని పక్షంలో పురుషుల పేరిట కూడా ఇస్తామన్నారు. ఇండ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదన్నారు. బహు నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఇండ్ల స్థలాలు లేని వారికి రెండో దశలో స్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూరుస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలనీ, ఇండ్ల విషయంలో కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటామనీ, ఏమీ ఇవ్వకపోయినా నిర్మాణాలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని ఇండ్ల నిధులు అడగలేదని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అటువంటి పొరపాటు చేయబోదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవనీ, లబ్దిదారుల ఇష్టం మేరకు నిర్మించుకోవచ్చని స్పష్టం చేశారు. నాలుగు దశల్లో నిర్మాణం చేపట్టి, నిర్మాణ దశల వారీగా చెల్లింపులు చేస్తామన్నారు. పునాదికి రూ. లక్ష, గోడలకు రూ.1.25 లక్షలు, శ్లాబులకు రూ.1.50 లక్షలు, ఇల్లు పూర్తయ్యాక మరో రూ. లక్ష చొప్పున లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోపాటు మిగతా మొత్తాన్ని రాష్ట్రమే భరిస్తుందన్నారు. రాబోయే నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్లు నిర్మించేలా చూస్తామని తెలిపారు. 16 శాఖల ఇంజనీర్ విభాగాలను ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి ఇండ్లను సమర్థవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా సంఘాల నుంచి సభ్యులు ఉంటారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా విషయంలో సాధ్యాసాధ్యాలపై ఆలోచన చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర నిధులతోపాటు రుణాలను తీసుకొస్తామని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా ఇండ్ల నిర్మాణం కొనసాగి తీరుతుందని భరోసా ఇచ్చారు. మంఖాల్, నందనవనం ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో కొన్ని అవకతవకలు జరిగాయనీ, వాటిని పరిష్కరించే బాధ్యతను ఆయా జిల్లా కలెక్టర్లకు అప్పగించామని మంత్రి తెలిపారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా ప్రజా పాలన

- నియామకాలపై ముఖ్యమంత్రి రేవంత్ తప్పుడు ప్రచారం
- వైఫల్యాలను విజయాలుగా చూపెట్టడం సిగ్గుచేటు
- రాష్ట్ర ప్రజలతో పాటు దేశాన్నీ తప్పుదోవ పట్టిస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్ ధ్వజం ముఖ్యమంత్రి ట్వీట్‌కు కౌంటర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతోపాటు దేశాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉద్యోగ నియామకాల అంశంలో సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సాధించిన ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సీఎం రేవంత్ శనివారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు స్పందించిన హరీశ్ రావు... సీఎం పేర్కొన్న అంశాలను తప్పుబడుతూ కౌంటరిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలనే కాక దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. కానీ ఈ నియామకాలపై సీఎం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని హరీశ్ వాపోయారు.

మిగతా 7లో..

5న రాష్ట్రానికి రాహుల్

- కుల గణనపై సమావేశానికి హాజరు
- ఖర్గే కూడా పాల్గొనే అవకాశం
- 6 లేదా 7న అఖిలపక్ష సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈనెల 5న రాష్ట్రానికి రానున్నారని, బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కుల గణనపై మేధావులు, పౌర హక్కు లు, విద్యార్థి, కుల సంఘాల నేతలతో జరిగే సమావేశంలో పాల్గొననున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తాను, సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకే ఆయన వస్తున్నారన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేనూ ఆహ్వానించామని, సమయం దొరికితే సమావేశంలో ఆయన కూడా పాల్గొనే ఆస్కారం ఉందని తెలిపారు. ఆ సమావేశంలో కుల గణనకు సంబంధించి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. గాంధీ భవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "దేశంలో ఏం జరుగుతున్నది అన్న దానిపై వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం ప్రధాని మోదీ ఎన్నడూ చేయలేదు. దానికి భిన్నంగా.. వాస్తవాలను తెలియాలని కోరుకునే వ్యక్తి రాహుల్‌గాంధీ. అందుకే కుల గణనపై కార్యక్రమంలో పాల్గొనేందుకు అంగీకరించారు. దీనినిబట్టే కుల గణనపై ఆయన చిత్తశుద్ధి స్పష్టమవుతోంది" అని వ్యాఖ్యానించారు. అలాగే, కుల గణనపై టీపీసీసీ తరపున ఈనెల 6 లేదా 7న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని, నాయకుల సూచనలు, సలహాలను తీసుకుని వాటిలో సహేతుకంగా ఉన్నవి స్వీకరిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ సహేతుకంగా, సజావుగా, ఎక్కడా బ్రేక్ రాకుండా జరగాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు.

ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు, ధర్పల్లి మండలం ఎల్లారెడ్డిపల్లిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ లో వెంటదివెంట వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొత్తగా ట్యాబ్ లు కేటాయించబడిన కేంద్రాల నిర్వాహకులు తక్షణమే డివైస్ మ్యాపింగ్ చేసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళం, పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం అంబదాస్ రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినిని మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ కేజీబీవీలో 6వ తరగతి చదువుతున్న సహస్ర అనే దళిత విద్యార్థినిని మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ గౌతమి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ కె. నాగజ్యోతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ మాక్లూర్ కేజీబీవీలో సోషల్ సీఆర్టీగా పనిచేస్తున్న గౌతమి రెడ్డి తన బంగారు గొలుసు పోయిందని సహస్ర అనే 6వ తరగతి విద్యార్థినిని నిజామాబాద్, మాలపల్లిలో గల ఫకీరు దగ్గరికి తీసుకు వెళ్లి మంత్రాలు (అంజనం) చేయించిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ భావజాలాన్ని పెంచాల్సిన టీచర్లే, ఇలా మూఢనమ్మకాలను ఆశ్రయించడం దారుణమన్నారు. ఈ ఘటనపై అన్ని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో కథనాలు వచ్చాయన్నారు. అయినప్పటికీ ఈ ఘటనకు ప్రధాన బాధ్యురాలైన సీఆర్టీ గౌతమిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఈ జాప్యానికి ఒక ఉపాధ్యాయ సంఘం నేత, ఎస్.ఎస్.ఏ అధికారిణిల పైరవీలే కారణమని ఆరోపించారు. తమ విధులు సక్రమంగా నిర్వహించకుండా పైరవీలతో దోషులను కాపాడే కుట్రలు చేస్తే, చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ ఘటనకు బాధ్యులైన టీచర్ గౌతమిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇలాంటి మూఢనమ్మకాలను, అశాస్త్రీయ భావజాలాన్ని, దుర్ఘటనలను నియంత్రించాలని, సైన్సు, శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో తగు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు రమేష్, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు హేమలత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి బీ. హేమలత రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ టోర్నమెంటుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బుద్ధిరాజు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న హేమలత నిజామాబాద్ జిల్లా లోని సారంగాపూర్ లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 జిల్లా స్థాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించింది. దీంతో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ విద్యార్థినీ హేమలతను శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగానే సమగ్ర కుల గణన

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగా సమగ్ర కుల గణన జరుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా నూతనంగా నియమింపబడిన మార్కెట్ కమిటీ అధ్యక్షులకు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు సన్మానించారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుల గణన అనేది అన్ని వర్గాల ప్రజలకు మంచి జగడానికే అని, కుల గణన జరిగితే కులంలో ఎందరు ఉన్నారో ఎవరికి ఏవిందంగా న్యాయం చేయగలమో అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమ చేపట్టడం జరిగిందని, కుల సర్వే చేయించడం వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి, ఉపది ఎలా అనే విషయాలు పరిగణనలోకి వస్తాయని, అందుకే దీనిని సమగ్ర కుటుంబ కుల సర్వేగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఇది ఎన్నికలకు ముందే తీర్మానించడం జరిగిందని, ఎన్నికల్లో ఎలిచిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేశామని, అదేవిధంగా కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమం అయిన కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. పూర్తిగా ఉపకులాల వారీగా జాబితా ప్రభుత్వాల వద్ద లేదని, బిజెపి వాళ్ళు సామాజిక న్యాయం చేస్తామని చెప్తున్నారు కానీ కులగణన చేయలేదని, పేదలకు న్యాయం జరగాలన్న, ఉపాధి కావాలన్నా ఆర్థికంగా ఎదగలన్న ఒక నిర్దిష్ట జాబితా వుండాలని, దాని కోసమే కుల గణన అనేది ముఖ్యమని ఆయన అన్నారు. తెలంగాణలో కులగనన చేసి అందరికీ న్యాయం అందించి దేశనికి ఆదర్శంగా నిలబడమే ప్రభుత్వ ఆలోచన కాబట్టి అందరూ దీనిలో పాల్గొనాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమగ్ర సర్వేలో మన జిల్లాలో గ్రామ పంచాయితీ సెక్రటరీలు,ఆశావర్కర్లు,ఉపాధ్యాయులు ఉన్నారని, వారు సజావుగా సర్వే నిర్వహించడానికి కాంగ్రెస్ కార్యకర్తలుగా వారి వెంట వుండి వారికి సహకరించాలని,సమగ్ర సర్వే అనేది విజయవంతంగా పూర్తి అయ్యేవిందగా చూడాలని అన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు సర్వే పూర్తి అవ్వాలనే అజెండాతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఈ ప్రాతిపదికన జనాభాను బట్టి రిజర్వేషన్ నిర్ణయించవచ్చని, ఇది ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కూలగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని, కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులందరికీ న్యాయం జరుగుతుందని అందరూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రధాని మోడీ ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు మాట్లాడుతున్నాడని తెలంగాణలో ఆరు గారెంటీలు అమలు చేయడం లేదని మాట్లాడుతున్నాడని కానీ తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,10లక్షల వరకు ఆరోగ్య శ్రీ, 500 లకే గ్యాస్ సిలిండర్, వేల ఉద్యోగాల భర్తీ ఎన్ని కార్యక్రమాలు అమలు చేశామని ఆయన అన్నారు. లిక్కర్ కు, డ్రగ్స్ కు భూముల ఆక్రమణకు సూత్రదరులుగా కేసీఆర్ కుటుంబం వుందని, కేసీఆర్ కుటుంబం అబడలు ఆడటంలో ముందుంటదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి బిసి కమిషన్ ఏర్పాటు చేశారని, బిసి లకు వున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని భూపతి రెడ్డి అన్నారు. బిజెపి నాయకులు చెప్పిన పసుపు బోర్డు ఎక్కడ వుందని, స్మార్ట్ సిటీ ఎక్కడ వుందని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది... మానాల మోహన్ రెడ్డి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అనేది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొని సక్రమంగా పూర్తి అయ్యే విధంగా దిశా నిర్దేశం చేయడానికి అని, మండల అధ్యక్షులు గాని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభుత్వాధికారులు తమ ప్రాంతంలో కుల సర్వే చేసే సమయంలో వారి వెంట ఉంటూ ప్రతి ఒక్క కుటుంబం సర్వే అయ్యే విధంగా ఏ కుటుంబం కూడా తప్పకుండా సర్వే చేయించడం తమ బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, సమగ్ర కుటుంబ సర్వే ని విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా పేద ప్రజలకు అనగారిన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ కలెక్టర్ గానీ ప్రభుత్వ సిబ్బంది పూర్తిగా తమ పనులను నిర్వహిస్తారన్నారు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం కావున అందరూ పాల్గొనాలని మానాల మోహన్ రెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథ లయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంస్ చైర్మన్ తర చంద్, డిసిసిబి వైస్ చైర్మన్ చంద్ర శేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పీసీసీ కార్యదర్శి వేణు గోపాల్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామార్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, కమ్మర్పలీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్, కార్పొరేటర్ రోహిత్, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

Special Secretary, Finance, Telangana
PEDDAPALLY COLLECT...
Unmute
Stop video
Share
AI Assistant

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై ఈ నెల 6 నుంచి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాల వ్యవధి లోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు. తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములు చేయాలని, ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒంటి గంట అనంతరం సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటదివెంట ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ, ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఈఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మతోన్మాద కార్పొరేట్ శక్తుల ప్రమాదం, వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యంపై నిర్వహిస్తున్న జాతీయ సెమినార్ ను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కోరారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో సెమినార్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎంసిపిఐయు), రివల్యూషనరీ మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ఎంపీఐ) ల ఆధ్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) సమావేశాలు నవంబర్ 5, 6, 7న హైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్లో జరుగుతున్ననని, అక్టోబర్ విప్లవ వారోత్సవాల సందర్భంగా జాతీయ సెమినర్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా లేకపోవడం వలన దేశ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణచివేతకు గురై, పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మైనార్టీ బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను రక్షణ రంగాన్ని సైతం కార్పొరేట్ సంపన్న వర్గాలకు, అదానీ, అంబానీ లకు అప్పగిస్తుందని విమర్శించారు. 78 సంవత్సరాల నుంచి ఉన్న విదేశాంగ విధానాన్ని సైతం దెబ్బకొట్టేందుకు సైతం వెనకాడటం లేదని ఆరోపించారు. దేశంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతుందని, కార్పొరేట్ వర్గాల దోపిడీ యదేచ్ఛగా సాధించేందుకు ఫాసిస్ట్ విధానాలను అనుసరించి, ప్రజా పోరాటాలను, ఉద్యమాలను అణిచివేస్తుందని విమర్శించారు. ప్రజాపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీలు తగిన ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్లేందుకు ఎంసిపిఐయు, ఆర్ఎంపిఐ ల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ సెమినార్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సెమినార్ కు వామపక్ష మేధావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు, యువత, విద్యార్థి, కార్మిక, సకల వర్గాలు పెద్ద ఎత్తున హాజరై, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు, ఏఐఎఫ్డిడబ్ల్యు నాయకులు దుర్గం లక్ష్మి, కామెర పద్మ, సంతోష్, అనిల్, నరేష్, వెంకటేష్, రాజలింగు రాజ్ కుమార్ లు పాల్గొన్నారు .

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
03-11-2024

అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను గుర్తించాలి
తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టీకరణ
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణపై కలెక్టర్లతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా, తాలు, తప్ప పేరుతొ రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం..
కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., నిజామాబాద్ జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయ్యిందని, అవసరమైన అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యిందని, జిల్లాలో 90 మిల్లులు అండర్ టేకింగ్ ఇచ్చాయని మంత్రి దృష్టికి తేగా, కలెక్టర్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదే తరహా చొరవ చూపుతూ ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతంగా జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రమేష్, డీసీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి గంగవ్వ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

మరిపెడ మండలంలో విస్తృతంగా జనవిజ్ఞాన సభ్యత్వ నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మరిపెడ మునిసిపల్ కేంద్రంలో విస్తృతంగా జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మూఢనమ్మకాలు పారదోలాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంత్రాలు చేతబడులు వంటివి గ్రామాలలో ప్రజలు నమ్మొద్దని అన్నారు. మండలంలో ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆక్తర్, సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందానికి సభ్యత్వాలను అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జనార్ధనా చారి, చెకుముకి కన్వీనర్ సుభాన్, కోశాధికారి లాల్ చంద్, పర్యావరణ కన్వీనర్ మంగు, సామాజిక న్యాయం విభాగం శ్రీశైలం, సమతా కన్వీనర్ రాజకుమారి, కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ నెల 25 నుంచి శీతాకాల పార్లమెంట్ సమావేశాలు

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకూ జరుగనున్నాయి. అధికారికంగా ప్రకటన వెలువడలేదు. అయితే ఈ తేదీలలోనే సమావేశాల ఏర్పాటుకు కసరత్తు జరుగుతోందని వెల్లడైంది. జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తరువాత జరిగే పార్లమెంట్ సెషన్ ఇదే. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రతిపత్తికి నేషనల్ కాన్ఫరెన్స్ తమ డిమాండ్ లేవనెత్తుతుందని భావిస్తున్నారు. పలు కీలక విషయాల ప్రస్తావనకు ఈ సెషన్ వేదిక కానుంది.

భూగర్భ జల పరిరక్షణపై అవగాహన

ఇంకుడు గుంత
తెలంగాణ ప్రభుత్వము
భూగర్భ జలశాఖ - నిజామాబాద్ జిల్లా
సమతల కందకాలు
రాతి కట్టలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జక్రాన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూగర్భ జల శాఖ వారి ఆధ్వర్యంలో విజన్ సంస్థ వారి సహకారంతో భూగర్భ జల పరిరక్షణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు, హైడ్రాలజిస్ట్ హరి, వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్, సాయిలు, గౌరవ అతిథులుగా మండల విద్యాధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగన్న, ఉపాధి హామీ ఎపిఓ రవి, ఏ ఈ మోహన్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ గంగాధర్, అమ్మ బడి ఆదర్శ కమిటీ లతా, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని, వివిధ పద్ధతుల ద్వారా భూగర్భ జలాలు పెంచాలని, నీటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వర్షం ద్వారా వచ్చే నీటిని వడిసిపెట్టి ఇంకింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ సిబ్బంది శరత్ కుమార్, రాజు, గగన్, హారిక, యాదగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

రావులపల్లి పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో 02న సూర్యాపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం గారు రావులపల్లి పి హెచ్ సి, ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పి హెచ్ సి పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విశ్లేషించారు. జాతీయ టీకాల కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించి ఎన్ సి డి కార్యక్రమం గురించి వైద్యాధికారిని వివరాల అడిగి ఎన్ సి డి స్క్రీనింగ్ 100% పూర్తి చేయాలని మరియు ఎన్ టి ఈ పి ప్రోగ్రాం లో ఎస్ సి ఎఫ్ క్యాంపులో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తిగారు, హెచ్ ఈ ఓ, తాదూరి వెంకన్న, కె. రవికుమార్, ఎం ఎల్ హెచ్ పి, మ్యాషిహా,ఫార్మసిస్ట్ శోభారాణి, జూనియర్ అసిస్టెంట్ శాంసన్ ,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, యాదగిరి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు
ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావదానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ వసంత,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, ఆ.ర్.టి.ఓ భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

కుల గణన స్థితిగతులపై విస్తృతస్థాయి సమీక్ష

ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి
మహబూబాద్ శాసనసభ్యులు మురళి నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన స్థితిగతు విస్తృతస్థాయి సమీక్ష సమావే

మానుకోట జిల్లామరిపెడ మున్సిపాలిటీలో(భార్గవి ఫంక్షన్ ఫంక్షన్ హాల్) నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన స్థితిగతులపై విస్తృతస్థాయి సమీక్ష సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం.. రాజకీయంగా బీసీలకు పెరగనున్న అవకాశాలు...ఆర్థిక సర్వే తో ఉపాధి కల్పన కు ప్రణాళిక.. గ్రామగ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్దులై కుల సర్వే ను ప్రతి ఇంటికి చేరవాయాలి ఎమ్మెల్యే డా. రామచందర్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు.ఈ కులగణన కార్యక్రమని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలి అని అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ కోరారు. అనంతరం మహబూబాద్ ఎమ్మెల్యే మురళి మాట్లాడుతు సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం రాజకీయంగా బీసీలకు పెరగనున్న అవకాశాలు ఆర్థిక సర్వే తో ఉపాధి కల్పన కు ప్రణాళిక గ్రామగ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్దులై కుల సర్వే ను ప్రతి ఇంటికి చేరవాయాలి ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులగణనతో బీసీలకు అలాగే అన్ని కులాలకు వర్గాలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
03-11-2024

బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ లకు ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా వెంటనే రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని జాతీయ బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో పద్మనాయక గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రజా సంఘాల, బీసీ సంఘాలతో సమగ్ర కులగణనకై జరిగిన సమావేశంలో ఈ మేరకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, రాబోయే ఐదేళ్లలో బీసీ లకు లక్ష కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నామినేట్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, చట్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, ఉన్నత విద్యల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచి, వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని, ఈడబ్ల్యూసి రిజర్వేషన్లను రాష్ట్రంలో ఉపసంహరించుకోవాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో సమస్త ఆత్మల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని సిఎస్ఐ సెయింట్ థామస్ చర్చ్ ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో సమస్త ఆత్మల దినోత్సవాన్ని(సమాదుల పండుగ)ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా క్రైస్తవులు తమ కుటుంబాలకు చెందిన పెద్దల సమాధులను అందంగా పూలతో అలంకరించి, కొవ్వొతులు వెలిగించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు మాట్లాడుతూ, నిద్రించిన విశ్వాసులను జ్ఞాపకం చేసుకొని, వారు ప్రభువు నందు ఉన్నారని, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రేవా జెర్నియా, పాస్టరేట్ సంఘం కార్యదర్శి బి రవి, పాస్టరేట్ స్టీవార్డ్ బి సంజీవయ్య, కోశాధికారి బి కిషోర్ కుమార్, రాజారత్నం, సంఘ సభ్యులు, వివిధ చర్చలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

మాక్లూర్ ను కప్పేసిన మంచు దుప్పటి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండలాన్ని మంచు దుప్పటి కప్పేసింది. శనివారం ఉద్యమ 5 గంటలనుండి విపరీతమని మంచుపొగ కమ్ముకుంది. ఉదయం 9 దాటిన పొగమంచు తొలగలేదు వరికోతల సమయం కావడంతో, కోత మిషన్ ఉదయం గం.10-30 ని దాటిన, ఎక్కడి కక్కడనే ఆగిపోయాయి. వాహన చోదకులు లైట్ లేనిదే నడపడం కష్టమయ్యింది. రైతులు వరిపంట కోసి వడ్లను రోడ్డు వెంబడి అరపోషారు. మంచువలన వాహన చోదకులు జాగ్రత్త వాహనాలు నడపాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలంతా మంచూతో అప్రమత్తంగా ఉండాలని,,50 సంవత్సరాలు దాటిన వారు జాగ్రత్త వశించాలని, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పోస్టాఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషి

రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

Shot on realme X7 5G

పట్టణంలో పోస్టాఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అదేవిధంగా పట్టణ రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సైతం కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలోని సింగరేణి అద్దె భవనంలో కొనసాగుతున్న పోస్టాఫీస్ ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పోస్టల్ అధికారులు, సిబ్బంది ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి అద్దె భవనంలో కొనసాగుతున్న పోస్టాఫీస్ శిదిలావస్థకు చేరిందని, కనీస సౌకర్యాలు సైతం లేకపోవడంతో ఉద్యోగులు,కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం, తపాల శాఖ ఉన్నతాధికారులతో చర్చించి, పోస్టాఫీసు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని రైల్వే స్టేషన్లో టికెట్ బుకింగ్ కౌంటర్ స్టేషన్ కు పశ్చిమం వైపు ఉండడంతో ప్రయాణికులు టికెట్ కొనుగోలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే టికెట్ బుకింగ్ కౌంటర్ ను రైల్వే స్టేషన్ కు తూర్పు వైపు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేసి, ప్రయాణీకుల ఇబ్బందులు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారి సుధాకర్ గౌడ్, సిబ్బంది జాఫర్, మల్లేష్, వెంకటేష్, సుధాకర్, అఖిల్ వంశీ, కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్, మంద తిరుమల్ రెడ్డి,ఎండి పాషా, ఇసాక్ జావిద్ లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట..

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి

వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో

రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా వరి కీ మద్దతు ధర నిర్ణయించి, రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే క్రమంలో తేమ, తప్ప, తాలు ఇతర అంశాలలో పాటించవలసిన జాగ్రత్తలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వరి కోత సమయంలో హార్వెస్టర్ నిర్వాహకుల సమన్వయంతో పని చేయాలని, ఆర్పిఎం 18 నుండి 20 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, గోదాములు, టార్పాలిన్లు, గన్నీ సంచులు, తూకం, తేమ యంత్రాలు, ధాన్యం క్లీనర్లు, ఇతర అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించే సమయంలో రవాణా, ఎగుమతి దిగుమతిలో హమాలీల నిర్వహణ ఇతర అంశాలపై పర్యవేక్షించాలన్నారు. రైస్ మిల్లులలో రిజిస్టర్లను స్పష్టంగా నిర్వహించాలని, రైస్ మిల్లర్లతో ఒప్పందాల ప్రక్రియ పకడ్బంధీగా ఉండాలని తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం వడ్ల సేకరణకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్లలో ధాన్యం అధికంగా ఉన్న సమయంలో గోదాములలో నిల్వ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, వర్షాభావ పరిస్థితులలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. జిల్లాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్ లను కేటాయించి, కుటుంబాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు, క్షేతస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి, ఎన్యుమరేషన్ లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్ లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే సమయంలో కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఒక వేళ వ్యవసాయ భూమి కలిగి ఉన్నట్లయితే ధరణి పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా తెలియజేయాలని, ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి, అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. నవంబర్ 6 నుండి 18 వరకు గుర్తించిన ఇండ్ల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించాలని, నవంబర్ 19 నుండి 27 వరకు సేకరించిన వివరాలను నిర్ణీత నమూనాలో నమోదు చేయాలని, నవంబర్ 27 నుండి 29 వరకు వివరాలను పునః పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో గుర్తించబడిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను దాదాపు ప్రారంభించడం జరిగిందని, కేంద్రాలకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా నియమించిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. జిల్లాలో సర్వే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో భారీగా కమ్ముకొన్న పొగమంచు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలాన్ని దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు,జనాలు సరిగ్గా కనబడక అవస్థలు పడ్డారు.ఉష్ణోగ్రతలు కూడా పడిపోవడంతో పొగమంచు కురియడంతో చాలా మంది ఇబ్బందులు పడ్డారు.. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో గత మూడు రోజులుగా మేఘావృతమైన వాతావరణం కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో చిరు జల్లులు కురియడంతో వాతావరణం చల్లబడింది.దీంతో ఉదయం పూట తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో చలి పెరిగి పెరిగింది.శనివారం ఉదయం ఎడపల్లి మండలం మొత్తం పొగమంచుతో కప్పివేసింది దీంతో తెల్లవారినా చీకటి అలుముకుంది.ఎదురుగా వచ్చే వాహనాలు కనబడలేకుండా పోయింది.దీంతో రోడ్లపై వాహనదారులు లైట్లు వేసుకుని రోడ్లపై ప్రయాణం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 9గంటల వరకు పొగమంచు కమ్మేయడంతో జనాలు ఇబ్బందులుపడ్డారు.9గంటల తర్వాత సూర్యుడు ఉదయించగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పొగమంచు తేలిపోయింది.

ఉత్తమ పోటోజర్నలిస్ట్ని సత్కరించిన టియుడబ్ల్యూజే(ఐజేయు)

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

ఉత్తమ పోటోజర్నలిస్ట్ గా రాష్ట్రస్థాయి అవార్డు సాధించి మహబూబాబాద్ జిల్లాకు కీర్తి తెచ్చిన "సాక్షి" దినపత్రిక ఫోటోజర్నలిస్ట్ మురళీమోహన్ ను టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా యూనియన్ సలహాదారు ఆ వుల యుగేందర్ ఎన్ యుజే జిల్లాఅధ్యక్షులు ఉదయ్ దీర్ సత్కరించి అభినందనలు తెలిపారు.

భగీరథ పైప్ లైన్ లీకేజి.. రోడ్డుపాలైన నీరు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇంటింటికి సురక్షిత మంచినీరు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన మిషన్భగీరథ పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పైప్ ల జాయింట్ల లోపమో,ఒత్తిడి వల్లనో పెద్దమొత్తంలో నీరు వృథా అవుతోంది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో బోధన్-నిజామాబాదు ప్రధాన రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్లైన్ వాల్వ్ వద్ద లీకేజీ అయి పెద్ద మొత్తంలో నీరు బయటకు పోయింది.పైప్లైన్ నుంచి వచ్చే నీరు ప్రెషర్ వల్ల ఎగసి పడుతూ కొన్ని వేల లీటర్ల త్రాగు నీరు రోడ్డుపాలైంది.వేంటనే స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే నీటి సరఫరాను నిలిపివేశారు.మళ్లీ ఇటువంటి ఘటనలు జరగకుండా పక్కడ్బంది చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

సాయి మాల ధరించిన శివ భక్తులు

గురు స్వామి హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

ఈరోజు కార్తీక మాసం కావున తుంగతుర్తి శివాలయంలో గురుస్వామి హరికృష్ణ గారి ఆధ్వర్యంలో శివ స్వాములు 25 మంది సాయి మాల వేశారు.అందులో వెంపటి వాళ్ళు ఇద్దరు గానుగుబండ మిగతా స్వాములు తుంగతుర్తి వారు జెరుపోతుల సోమయ్య, పూసపెల్లి దశరథ, చిన్నస్వామి,యువరాజ్ స్వామి,బ్రహ్మచారి స్వామి శ్రీశైలం స్వామి,గణేష్ స్వాములు, పల్లి స్వామి, మిగతా స్వాములందరూ మాల ధరించినారు.

దేశంలో హరిత విప్లవం తెచ్చిన
మహానాయకురాలు
శ్రీమతి ఇందిరాగాంధీ

హైదరాబాద్ బిఆర్ కే భవన్లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి అధ్యక్షతన జరిగిన మొట్టమొదటి మీటింగ్లో పాల్గొని వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు, ఆధునిక వ్యవసాయం, రైతు సమస్యలు, గురించి మాట్లాడి రైతుని రాజుని చేయడమే ఈ కమిషన్ యొక్క లక్ష్యం అని తెలిపిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

గొప్ప మనసు చాటుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ మల్లా రెడ్డి కాలేజీ నందు ఇంజనీరింగ్ చదువుతున్న తేజస్విని రెడ్డి అటు విద్యలోను ఇటు క్రీడల లోనూ రాణిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన తేజస్విని, మహిళల జాతీయ స్థాయి ఫెన్సింగ్ , కబడ్డీ క్రీడాకారులు. గతంలో ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించారు. ఈనెల 06-11-2024 నుండి 11-11-2024 వరుకు జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరగబోయే ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్ర తరుపున పాల్గొనన్నున్నారు. ఈ విషయం పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి దృష్టికి రాగా వారు తక్షణమే స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించడం మన బాధ్యత అని వెన్నల ఫౌండేషన్ సారథ్యంలో ముప్పై అయిదు వేల రూపాయలు 35000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సమావేశంలో వెన్నెల స్ట్రాటెజిక్ నెటవర్కింగ్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి బండి చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయమే బీసి కులగణన

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కుల గణ ప్రక్రియపై సూచనలు సలహాల సన్నాహక సమావేశం కొంపల్లి లోనీ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చెల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణాలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఆమాటను నిలబెట్టడం ప్రతి కాంగ్రెస్ నేత బాధ్యతని అన్నారు. బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం సంపద సమాన పంపిణీ కొరకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కుల గణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ హయాం లోనే 2011లో కుల గణన జరిగిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కుల గణన జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచి పోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న, ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

పిల్లితో చెలగాటం.. కుక్కకు ప్రాణసంకటం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కుక్కతో చెలగాటం... పిల్లికి ప్రాణసంకటం అనేది విన్నాం కానీ దీనికి విరుద్ధంగా పిల్లితో చెలగాటం... కుక్కకు ప్రాణసంకటం అనేది ఈచిత్రం చూస్తే అర్థమవుతుంది. కుక్కను చూస్తే పిల్లి పారిపోతుందనే విషయం తెలిసిందే. కానీ ఎడపల్లి మండలంలో దీనికి విరుద్ధంగా ఓఘటన చోటు చేసుకుంది. ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామశివారులో శనివారం ఓ పిల్లి కుక్కను తరిమిన ఘటన చోటుచేసుకుంది. దాబా బయట తిరుగుతున్న పిల్లిని చూసి కుక్క అక్కడికి చేరుకొని దాడి చేసేందుకు ప్రయత్నించింది. కుక్కను చూసినపిల్లి బయపడకుండా వెంటనే పిల్లి ఎదురు దాడికి పాల్పడడంతో అక్కడి నుంచి కుక్క పారిపోయింది. ఈవీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

గ్రామ సభలు లేకుండా ఇందిరమ్మ కమిటీల ఏర్పాట్లా...?

భాజపా జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గ్రామ సభలు లేకుండా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయడం ప్రజా వ్యతిరేక నిర్ణయం అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించుకొని నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల కోసం కమిటీ ఏర్పాట్ల విషయంలో గ్రామ సభలు నిర్వహించకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, కాంగ్రెస్ ప్రతినిధులకు కమిటీలలో స్థానం కల్పించడం ఎలా ప్రభుత్వం సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. 15 ఫైనాన్స్ కమిషన్ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వచ్చే నిధులను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉపయోగించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలను కలిపి గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేయకుండా సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా కేవలం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు చెందిన అనుచరులను ఎంపిక చేసే విధంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పరచుకోవడం చాలా విడ్డురంగా ఉందని ఆరోపించారు. సొమ్ము ఒకడిది సోకొకడిది అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు గ్రామ ప్రజల అభివృద్ధి కోసం విడుదలవుతున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మాత్రమే విడుదలవుతున్నాయని గొప్పలు చెప్పుకుంటూ డబ్బాలు కొట్టుకుంటున్న స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు ఇప్పటికైనా నిజాలు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం అండ లేకుండా మీరు ఏ ఒక్క పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధులతో అమలు చేసే సత్తా లేని ప్రభుత్వం గొప్పలకు పోతుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల్లో అన్ని పార్టీలను కలుపుకొని కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి లబ్ది చేకూరేలా చేయాలని, లేదంటే కాంగ్రెస్ నాయకులు కమిషన్లు తీసుకొని కేటాయించే పద్ధతులను బయటపెట్టి, ప్రజలు బట్టలు విప్పి రోడ్లమీద పరిగెత్తేలా చేస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు...

సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ యాదవుల దీర్ఘకాలిక కల నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వం : టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కార్యక్రమం లో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో కొరమ్స్ సదర్ సయ్యటా ఆధ్వర్యంలో మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సదర్ అనేది యాదవుల ఖాదర్ అని, అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య యాదవ్, ఎల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్ యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్ టియుసి నాయకులు నరసింహయాదవ్, మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, వేంకటేష్, పెద్ద ఎత్తున యాదవ సోదరులు పాల్గొన్నారు..

అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపితే చర్యలు తప్పవు

ఐనవోలు ఎస్ఐ శ్రీనివాస్

అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న 5 టిప్పర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఐనవోలు ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఐనవోలు మండలంలోని పంతిని గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపి, నిల్వ చేస్తున్నారని సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదు టిప్పర్ లారీలను పోలీసులు స్వాధీనం చేసుకొని, వాహనాల యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ వెల్లడించారు.

మాందాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాందాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశువైద్య మరియ పశు వర్ధక ఆధ్వర్యంలో మాందాపూర్ గ్రామంలో ,మండల పశువైద్యకారులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే,మరియు ఉమమాసాహెర్‌లు, పశువులకు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా పశులుకలిగిన రైతులకు, ఈ టీకాలపై అవగాహనకల్పించి, పలు సూచనలు చేశారు. పశువులకు ఈ వ్యాది సోకేతే పశువుల కాలి డెక్కలో, మూతి పైని పుండ్లు ఏర్పాడుతాయని, దిని వలన పాల ఉత్పత్తి, పునరోత్పత్తి తగ్గుతుందని పాడి రైతులకు తెలియజేశారు. కార్యక్రమములో వీరితోపాటు హమ్మద్ పాషా వి ఏ,టి. వినిత వియల్‌ఒ,ఆర్. కల్యాణి టీవీఓ. ఆఫీస్ సబార్డెన్స్ గంగాధర్,శ్యామల,మహేశ్వరీ, పుష్ప,గొపాలమిత్ర బేగ్, సుదీర్, సలీమ్,పాడికిలిగిన రైతరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
MANDAMARRI

సింగరేణి ఏరియా ఎస్ఓటు జిఎం సేవలందించి, భూపాలపల్లి ఏరియా జిఎం గా బదిలీపై వెళున్న రాజేశ్వర్ రెడ్డిని శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఏరియాలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్టు అధికారులు, డిజిఎం లు,హెచ్ఓడి లు, గ్రూప్ ఏజెంట్లు, వివిధ గనుల, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలి

వర్ధన్నపేట ఎస్ఐ రాజు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

గంజాయి గాని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా, జరుగుతున్న క్రమంలో నేర నియంత్రణకై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని వర్ధన్నపేట ఎస్ఐ రాజు తెలిపారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గంజాయి, సైబర్ క్రైమ్స్, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రజల దృష్టికి ఎలాంటి గంజాయికి సంబంధించి గాని, అసాంఘిక కార్యక్రమాల గురించి కానీ సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. వర్ధన్నపేట పోలీసులు, అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లాల అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

రైతుల ధాన్యాలకు తరుగు పేరుతో కోతలొద్దు

జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేఘ వంతంగా జరగాలి?

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలు జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తమ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతుల పండించిన ధాన్యాలను కొనుగోలు చేసే విధంగా ముందుకొచ్చిందని అందుకు అనుగుణంగా ఆయా జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ ఆదేశాలు కనుగుణంగా ఇప్పటికే జిల్లాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల ధాన్యాలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రితో పాటు పౌరసరఫరాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహాన్ లు రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై చాలా రోజులైందని జిల్లా అధికారులు ఇప్పటికే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు వెంటనే చేపట్టాలని ఆయన కలెక్టర్లతో కోరారు. తరుగు పేరుతో రైస్ మిల్లర్లు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి వివరించారు. ఇప్పటికే ఆయా జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ఐకెపి, ఏఎంసి, సివిల్ సప్లైధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. వాటి ద్వారా వెంటనే కొనుగోళ్లను సత్వరమే ప్రారంభించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు వివరించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని గుర్తు చేశారు, ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ జరిగేలా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవడమే గాక వారి పర్యవేక్షణలో జరగాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు వచ్చే సీజన్లో సన్న రకం ధాన్యాల సాగుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహించేందుకు కృషి చేయాలని కోరారు. సన్న రకాలను విస్తృతంగా సాగు చేస్తే ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయల అదనంగా బోనస్ ప్రకటించిన విషయాన్ని రైతులకు తెలపాలని మంత్రి వివరించారు అన్నదాతల సౌలభ్యం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ప్యాడీ క్లీనర్ లతో పాటు ఇతర సామాగ్రిని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం ధాన్యాన్ని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రైస్ మిల్లర్లు ప్రత్యేకంగా తాలు పేరుతో ధాన్యం కోతలు చెప్పకుండా చర్యలు చేపట్టాల ని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నాణ్యత ప్రమాణాల పేరుతో, రైతుకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని మంత్రి అధికారులతో కోరారు. ధాన్యం నాణ్యత ప్రమాణాల గురించి అధికారులు రైతులలో అవగాహన కల్పించేందుకు విస్తృతంగ ప్రచారం చేయాలని మంత్రి కోరారు. రైతులు పండించిన వరి ధాన్యాలను కల్లాల వద్ద ఆరబెట్టుకొని, ప్యాడి క్లీనర్లతో శుభ్రపరచుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం నిల్వలకు ఎలాంటి కొరత లేదని మంత్రితో తెలిపారు. ఐ.కె.పి, పి.పి.సి సివిల్ సప్లై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్ళి పరిశీలించడం జరిగిందని కలెక్టర్ హనుమంతరావు మంత్రిత్వ వివరించారు, తేమ శాతం పరిష్కారం కోసం జిల్లా మిల్లర్స్ లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయటం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వారి ధాన్యాలను నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ధాన్యం స్టోరేజ్ కేపాసిటి ఉందని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. మిల్లర్ల దగ్గర నుండి ఏ సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలను వాళ్లకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్,రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సివిల్ సప్లై అధికారి వనజాత, జగదీష్ కుమార్, వ్యవసాయ అధికారి గోపాల్ , మార్కెటింగ్ అధికారి సబిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హెచ్చరించడంతో దిగివచ్చిన మిల్లర్లు

రైతుల ధాన్యాలను లోడ్ దించుకోకుంటే రైస్ మిల్లులు సీజ్??

మిల్లర్లు మొండికేస్తే జీవో ఎంఎస్ నెంబర్ 25/2023 అమలకు హెచ్చరించి ప్రభుత్వం?

సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చకపోతే రైతుల ధాన్యం లోడ్లను మిల్లుల వద్ద దించుకోబోమని ఇటీవల రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి హెచ్చరించే విషయం తెలిసిందే. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం, ప్రజల ప్రజాపాలన కొనసాగిస్తున్న నేపద్యం లో మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించే బదులు సిఎంఆర్ ధాన్యాలను తమ మిల్లుల వద్ద రైతుల లోడ్ ధాన్యాలను దించుకోకపోతే సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోరా సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే ప్రతి మిల్లర్ సిఎంఆర్ కొనుగోళ్లలో భాగస్వామ్యం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పౌరసరఫల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ జారీ చేయడమే గాక ప్రతి రైస్ మిల్లులో 50% ప్రభుత్వ ధాన్యం ఉండేలా, లేకపోతే 2023 లో జారీ చేసిన జీవో 25న ఈ సీజన్లో అమలు చేసేందుకు నిర్ణయించినట్లు విశ్వసినియ సమాచారం. అంతేగాక ప్రతి మిల్లు లో ప్రభుత్వ ధాన్యం నిలువలకు ఏ రిజిస్టర్ లో పేర్కొన్నాలని, బి రిజిస్టర్ లో ప్రైవేట్ ధాన్యం నిల్వలను నమోదు చేసే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు పట్టే విధంగా సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక దొడ్డు ధాన్యం మిల్లింగ్ కు 40 రూపాయలు, సన్న ధాన్యంకు 50 రూపాయలు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. మిల్లర్లు కోరిన విధంగా మిల్లింగ్ చార్జీలను ప్రభుత్వం పెంచడంతో ప్రభుత్వ కొనుగోలు చేసిన ధాన్యాలను సకాలంలో మిల్లింగ్ చేస్తేనే పెంచిన మిల్లింగ్ చార్జీలను ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించనున్నట్లు సమాచారం.

నిబంధనలు పాటించని హెూటల్పై

ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు

30 వేల జరిమానా

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అపరిశుభ్రత వాతావరణంలో నిర్వహించబడుతున్న పలు హెూటళ్ల పై ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డిలతో పాటు వారి సిబ్బంది కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి 30 వేల జరినామా వసూలు చేయడమే గాక నోటీసులు జారీ చేసినట్లు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ దాడులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదేశాలతో నిర్వహించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దాడులు నిర్వహించిన హెూటళ్ల పేర్లను పత్రిక ప్రకటనలో పేర్కొనకుండా ఆ హెూటల్స్ లలోని వంటగదులను, స్టోర్ రూమ్, భోజనశాలలను కూడా పరిశీలించినట్లు తెలిపారు. కుళ్లిపోయిన ఆహార పదార్థాలను, కూరగాయలను, గమనించి అప్పటికప్పుడు చెత్త బుట్టలో వేయించారనీ తెలిపారు. తాజా కూరగాయలను, ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు పొందిన నూనె,పప్పులు, పిండి, మొదలగు పదార్థాలను ఎక్స్ పైరీ కాకముందే వాడాలని, తయారుచేసిన ఆహార పదార్థాలు ఈగలు ,దోమలు , బొద్దింకలు పడకుండా శుభ్రంగా ఉంచాలని , నిల్వ ఉంచిన , కుళ్ళిన, ఆహార పదార్థాలను వాడకూడదని, తాజ ఆహార పదార్థాలని ప్రజలకు అందించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిపారు. నియమాలు నిబంధనలు తప్పకుండా పాటించాలని అతిక్రమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇకపై నుంచి ఆకస్మిక దాడులు జరుగుతూనే ఉంటాయని ఆహార పదార్థాల విక్రయదారులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు ఆహార పదార్థాలను కల్తీ చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడకూడదని తెలిపారు. ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా, శుభ్రంగాను ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

అధ్యక్షునిగా గడ్డం రామి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా గడ్డం రామి రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రామిరెడ్డి చెప్పారు . శనివారం మండల కేంద్రం లో విలేకరులతో మాట్లాడుతూ కోదాడ నియోజక వర్గ శాసన సభ్యులు నల్ల మాద ఉత్తమ్ పద్మావతి ఆదేశాల ప్రకారం పార్టీ ఆదేశించిన విధంగా నా పై నమ్మకంతో నాకు ఇచ్చిన అవకాశాన్ని గ్రామంలో ప్రతి ఒక్కరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నా ఎన్నికకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అయ్యప్ప స్వాముల అన్న సమారాధనలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్-2, శ్రీశ్రీశ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు నిర్వహించు 14వ వార్షికోత్సవ అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమమునకు నిర్వాహకులు ఎల్ . నాగేశ్వరరావు , ఎల్ .రాజా ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అయ్యప్ప స్వాముల పూజలలో అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,అడబాల షణ్ముఖ, గడ్డం వీర , వెంకట్ , సూర్య, పులగం సుబ్బు, భక్తులు పాల్గొన్నారు.

కార్తీక మాసం..శివాలయంలో ఎమ్మెల్యే కృష్ణా రావు ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కార్తీక మాసము సంధర్భాముగా కూకట్ పల్లిలోని పాత శివాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కే.పి.హెచ్.బి కాలనీ కన్యకా పరామేశ్వరి దేవాలయంలో అయ్యప్ప స్వాముల అన్నప్రసాదం (బిక్షా) కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, దేవాలయ చైర్మన్ కుమారస్వామీ, తదితరులు పాల్గొన్నారు.

ఆధిపత్య వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ చిన వెంకట్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె కాంగ్రెస్ పార్టీ లో అది పత్య వర్గాలకు అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ చిన వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బొక్క వెంకట్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తలు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి సంబంధం లేని వ్యక్తి కనీసం సభ్యత్వం కూడా లేని వ్యక్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎవరు నియమించడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు వ్యక్తులు వారి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా బి అర్ ఎస్ పార్టీ వారితో కుమ్మక్కై గ్రామం లో రాజకీయం కలుషితం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గడిసిన 10సంవత్సరాలు గా బిఆర్యస్ ప్రభుత్వం లో డబులు బెడ్ రూమ్ ఇండ్లు అమ్ముకొని ఇంటి స్థలాలు కబ్జా చేసి లోన్ల పేరుతో డబ్బులు దండుకొని అర్హులైన పేదలకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేసిన ఘనులు నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నీ విచ్ఛిన్న చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఎంతో కష్ట పడి కోదాడ ఎమ్మెల్యే గా పద్మావతి నీ గెలుపించుకోవడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజులుగా గ్రామం లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నిక తెలంగాణలో ఎలాంటి ఉత్తర్వులు లేవని జిల్లా పార్టీ పిలుపు లేకుండా నియోజక వర్గ వ్యాపితంగా లేని గ్రామ అధ్యక్షుని ఎన్నిక ఎట్లా ఉంటుందని ప్రశ్నించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులందరి సమక్షంలో ఎన్నికను ప్రజా స్వామ్య పద్ధతిలో చేయాలని ఎమ్మెల్యే పద్మావతికి మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి, ఐతగాని వెంకన్న, బొడ్డు సాలయ్య , బొల్లం నారాయణ, కారింగుల కనకయ్య, మల్సూర్, శ్రీకాంత్ ,డి.ఎల్లయ్య, వీర బాబు , వీరాస్వామి, వెంకన్న , సాలయ్య, జహంగీర్, గోపి , పేరమయ్య , వెంకటయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకారపు వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

డీసీసీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకారపు వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు అన్నారు.వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మొరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసిర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణ మూర్తి, సీనియర్ నాయకులు ఎల్లంల కొమురెల్లి, మామిడి సత్యనారాయణ, జేరిపోతుల సోమయ్య, కుంభం మధు,కుంభం వెంకటేశ్వర్లు,బింగి కృష్ణమూర్తి,మేకల సత్యనారాయణ,దాసరి రవీందర్, నర్సింగ లింగయ్య,మాదగాని కృష్ణమూర్తి,దొనకొండ వెంకన్న, చెనగాని సోమయ్య, బొల్లం సైదులు, జేరిపోతుల రాంబాబు,మాదగాని సుదర్శన్,వల్లాల ఖాజా,మామిడి అనిల్,గొల్ల వేణుగోపాల్, చేనగాని శేఖర్, బూడిద అశోక్,కామ గాని మధు,మండల ప్రవీణ్,ప్రమోద్, పగిడి మర్రి మహేష్,మామిడి మహేష్, రేగటి సురేష్, రింగు శివ తదితరులు పాల్గొన్నారు.

మోడీ, రేవంత్ ట్వీట్ ఫైట్

(మొదటి పేజీ తరువాయి)..

మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంచు చెరువు భూమి కూడా కబ్జా కాలేదు. అంతేనా.. మేం ఫ్యూచర్ సిటీని సృష్టిస్తున్నాం. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటుచేస్తున్నాం.

ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి)..

ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను ఇచ్చి ఆయా నియామకాలు తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, ఇప్పటిదాకా కనీసం పది శాతం ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని పేర్కొన్నారు. 2023 డిసెంబరు 9 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా.. అర్హులైన రైతుల్లో సగం కంటే ఎక్కువ మంది ఇంకా మాఫీ కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొంది అన్నారు. పెన్షన్, మహిళలకు ఆర్థిక సాయం, విద్యా భరోసా, పంట బోనస్, కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తులం బంగారం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ వాహనాలు వంటి ఏ ఒక్క హామీని ప్రభుత్వం ఇప్పటిదాకా నెరవేర్చలేదని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు నెరవేరుస్తామని ప్రకటించారని, ప్రభుత్వ ఏర్పాటై 300 రోజులు కావొస్తున్న హామీలు నెరవేర్చలేకపోయారని తెలిపారు. రాష్ట్రంలో వాస్తవాలు ఇలా ఉంటే.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ మాత్రం తమ వైఫల్యాలను విజయాలుగా చూపించేందుకు విఫలయత్నం చేస్తూ దేశ ప్రజలను మభ్యపెట్టడం సిగ్గుచేటని హరీశ్‌రావు పేర్కొన్నారు.

విజయవంతం అయిన మెడికల్ క్యాంపు

ప్రభుత్వం వైద్య సేవలను పెంచాలి

నున్నా నాగేశ్వరరావు

టైమ్స్ఆఫ్ వార్త (ఖమ్మం):

విద్య, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని, ప్రధానంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న వైద్యులు, నర్సుల పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన హెల్త్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బివికె) ఆధ్వర్యంలో బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మెడిసిన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ఏడు సంవత్సరాలుగా ఉచితంగా ఖమ్మం జిల్లాలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇదే అని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే పౌష్టికాహారం అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాలని బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. క్యాన్సర్, హార్ట్ తదితర రోగాలు ఈమధ్య కాలంలో బాగా పెరిగాయి అని, వీటికి చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళితే ఆస్తులు అమ్ముకునే స్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జడల రణధీర్ రోగులను పరీక్షించి రెండు వందల మంది పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంటి పరిక్షలు, షుగర్, బిపి సేవలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ప్రముఖ డాక్టర్ రాజేష్ చెవి, ముక్కు, గొంతు వైద్య సేవలు అందించారు. ప్రముఖ డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ పి.సుబ్బారావు, డాక్టర్ జెట్ల రంగారావు పేషెంట్లను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఎం.సుబ్బారావు, పి.ఝాన్సీ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, నర్రా రమేష్, పి.వాసు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

పల్లా జాన్ రాములు పేదల పక్షపాతి

ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ విజయవంతం : పల్లా కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త (ఖమ్మం):

పల్లా జాన్ రాములు పేద ప్రజల పక్షపాతి అని, ఆయన పీడిత వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి, పేదోళ్లపక్షం నిలిచారని ఆయన కుమారుడు పల్లా కిరణ్ అన్నారు. పల్లా జాన్ రాములు 86వ జయంతి సందర్భంగా ఆయన కుమారుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో మిషన్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎంతోమంది పేదలు, వివిధ వ్యాధులతో బాధపడుతూ కనీసం వైద్యానికి నోచుకోని వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారు. ఈ ఉచిత వైద్య కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత పరీక్షలు, మందులు ఉచితంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం పల్లా కిరణ్ కుమార్ వారి నాన్న జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కరోనా వరదల సమయంలోనూ సేవా కార్యక్రమాలు కరోనా సమయంలోనూ, వరదల సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి వారికి నిత్యావసర సరుకులు, త్రాగునీరు, మందులు, బట్టలు పంపిణీ చేసినారు. ప్రత్యేకంగా క్యాన్సర్, తలసేమియా రోగులకు ఉచిత క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే పేద పిల్లలు ఫీజు కట్టలేని స్థితిలో ఉండగా పల్లా కిరణ్ కుమార్ వారికి ఆర్థిక సహాయం చేసి వారికి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో గులగట్టు ఎల్లయ్య (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్), సుఖభోగి కోటేశ్వర రావు (రిటైర్డ్ లెక్చలర్), చిలకబత్తిని కనకయ్య, సి.హెచ్ రాజశేఖర్, రవి కిషోర్, తిరుమలరావు, పల్లా పవన్, దార శ్రావణ్, పల్లా స్పందన, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదుకున్న గిల్, పంత్

కివీస్ రెండో ఇన్నింగ్స్ 171/9

జడేజా, అశ్విన్, సుందర్ మాయ

శుభ్‌మన్ గిల్, పంత్ అర్ధ సెంచరీలు

భారత్ తొలి ఇన్నింగ్స్ 263/10

భారత్, న్యూజిలాండ్ మూడో టెస్టు రెండో రోజు

ముంబయి

వాంఖడె టెస్టు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. స్పిన్ మాయజాలంతో మూడో రోజే టెస్టు మ్యాచ్‌లో ఫలితం తేలనుంది. శుభ్‌మన్ గిల్ (90, 146 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), రిషబ్ పంత్ (60, 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేసింది. 28 పరుగుల విలువైన ఆధిక్యం సొంతం చేసుకుంది. వాషింగ్టన్ సుందర్ (38 నాటౌట్, 36 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), యశస్వి జైస్వాల్ (30) రాణించారు. స్పిన్ త్రయం రవీంద్ర జడేజా (4/52), అశ్విన్ (3/63), సుందర్ (1/30) మెరవటంతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 171/9తో పోరాడుతోంది. విల్ యంగ్ (51, 100 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గ్లెన్ ఫిలిప్స్ (26), డెవాన్ కాన్వే (22), డార్లీ మిచెల్ (21) రాణించారు. న్యూజిలాండ్ ప్రస్తుతం 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. చివరి వికెట్‌ను మరో పది పరుగులు జోడించినా.. నాల్గో ఇన్నింగ్స్‌లో భారత్ లక్ష్యఛేదన కష్టసాధ్యమే కానుంది.

గిల్, పంత్ అర్ధ సెంచరీలు

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేసింది. స్పిన్‌ను అనుకూలించిన పిచ్‌పై సోధి, ఫిలిప్స్, అజాజ్ పటేల్ మాయ చేసినా మనోళ్లు విలువైన ఆధిక్యం దక్కించుకున్నారు. 28 పరుగుల ఆధిక్యంతో న్యూజిలాండ్‌పై పైచేయి సాధించారు. యువ బ్యాటర్లు ఇద్దరూ అర్ధ సెంచరీలు సాధించటంతో ఇది సాధ్యపడింది. శుభ్‌మన్ గిల్ (90), రిషబ్ పంత్ (60) కివీస్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నారు. గిల్ 66 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో అర్ధ సెంచరీ సాధించగా.. పంత్ తనదైన శైలిలో ఫటాఫట్ ఇన్నింగ్స్ ఆడాడు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాది 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. ఈ జోడీ ఐదో వికెట్‌కు వేగంగా 96 పరుగులు జోడించింది. లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా (14), సర్ఫరాజ్ ఖాన్ (0), అశ్విన్ (6) మళ్లీ నిరాశపరిచారు. వాషింగ్టన్ సుందర్ (38) నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో వీర విహారం చేశాడు. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో పైచేయి సాధించింది. కివీస్ స్పిన్నర్ అజాజ్ పటేల్ (5/103) ఐదు వికెట్ల ప్రదర్శనతో మాయ చేశాడు. హెన్రీ, ఫిలిప్స్, సోధి తలా ఓ వికెట్ పడగొట్టారు. భారత ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లి, ఆకాశ్ దీప్ రనౌట్‌గా నిష్క్రమించారు.

జడేజా, అశ్విన్ మాయజాలం

భారత స్పిన్ త్రయం మాయ చేసింది. 43.3 ఓవర్లలోనే న్యూజిలాండ్ 9 వికెట్లను కుప్పకూల్చింది. విల్ యంగ్ (51, 100 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో చెలరేగాడు. కానీ ఇతర బ్యాటర్లు ఎవరూ భారత స్పిన్నర్లను ఎదుర్కొలేకపోయారు. ఓపెనర్ డెవాన్ కాన్వే (22), డార్లీ మిచెల్ (21), గ్లెన్ ఫిలిప్స్ (26) విలువైన పరుగులు జోడించారు. కెప్టెన్ టామ్ లేథమ్ (1), రచిన్ రవీంద్ర (4), టామ్ బ్లండెల్ (4), ఇశ్ సోధి (8) తేలిపోయారు. టీ విరామ సమయానికి 26/1తో నిలిచిన న్యూజిలాండ్.. చివరి సెషన్లో ఏకంగా 8 వికెట్లు కోల్పోయింది. ఇదే సమయంలో న్యూజిలాండ్ వేగంగా పరుగులు పిండుకుంది. 3.93 రన్‌రేట్‌తో స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. రవీంద్ర జడేజా (4/52), అశ్విన్ (3/63), సుందర్ (1/30) మాయ చేసినా.. ఎక్స్‌ట్రాల రూపంలో భారత్ 17 పరుగులు కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 171/9తో ఆడుతుంది. అజాజ్ పటేల్ (7 నాటౌట్) అజేయంగా క్రీజులో ఉండగా.. విలియం ఓరౌర్క్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది. తొలి ఇన్నింగ్స్ లోటు అనంతరం న్యూజిలాండ్ 143 పరుగుల ముందంజలో నిలిచింది.

ఓరుగల్లులో మొట్ట మొదటి అతి ఖరీదైన

బిఎండబ్ల్యూ ఎక్స్‌ఎం కారు

ప్రముఖ వ్యాపార వేత్త నంబర్ వన్ శ్రీధర్ కారుకు ఒకటో నంబర్

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:

DISTRICT TRANSPORT
REGIONAL TRANSPORT
AUTHORITY [RTA]

హనుమకొండ పట్టణ కేంద్రానికి చెందిన జి.శ్రీధర్ రావు (నంబర్ వన్ శ్రీధర్) అనే వ్యాపారవేత్త నాలుగు కోట్ల 80 లక్షల విలువ గల బీఎండబ్ల్యూ ఎక్స్‌ఎం ఇంపోర్టెడ్ సిబియు కారు ఫస్ట్ ఇన్ తెలంగాణలో ఖరీదు చేశారు. కాగా ఈ కారుకు శనివారం వరంగల్ ఆర్టిఓ కార్యాలయంలో టీజీ 24 ఏ 1 గా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంత ఖరీదైన కారును చూసి వాహనదారులు మురిసిపోయారు. తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడైన వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, సిలువేరు శ్రీధర్ లు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి, శాలువా పుష్ప గుచ్చం అందజేసి సత్కరించారు. తెలంగాణలో మొదటి కారును ఖరీదు చేసినందుకు, మొదటి నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన పలువురు వాహనదారులు ఈ కారుతో సెల్ఫీలు దిగడానికి పోటీలు పడ్డారు. నగరంలో ఈ కారు రోడ్ల మీద పరుగులు తీస్తూ ఉండడంతో పలువురు వాహనదారులు మంత్రముగ్ధులయ్యారు.